Regd. No: H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 10-12-76

**OLUCEM**
(ఓలూసెమ్)
వాటర్‌ప్రూఫ్ సిమెంటు పెయింట్
మీ ఇంటి గోడలకు రంగురంగుల ఓలూసెమ్ వేయండి. అందంగాను వుంటుంది. గోడలోకి చెమ్మను చేరనివ్వదు.
—తయారుచేయువారు—
శోభన్ పెయింట్సు
శోభన నగర్ – నెల్లూరు-3.
ఫోన్ : 506

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 50

నెల్లూరు రంగమహల్‌లో
9-12-76 నుండి రోజూ 5 ఆటలు
రామారావు, కృష్ణంరాజు, రామకృష్ణ నటించిన
"మంచికి మరోపేరు"
ఈస్ట్‌మన్ కలర్
శేష్‌మహల్‌లో
దేవుడే గెలిచాడు (కలర్)
కృష్ణ, జగ్గయ్య, విజయనిర్మల.

# తుఫాను బీభత్సంనుండి జిల్లా కోలుకోవాలంటే కేంద్రం పెద్దగాఆదుకోవాలి!

మూడు తుఫాను ముట్టడులతో దావు దెబ్బతిని ముక్కముక్కలుగా నెల్లూరు జిల్లాను కళ్ళారా చూచి, ఆగోడు చెవులారా విని, కేంద్రప్రభుత్వానికి నివేదించే నిమిత్తం రేపు – శనివారం – ఒక కేంద్రబృందం రాబోతూంది. ప్లానింగ్ కమిషన్ సలహాదారు డాక్టర్ సతీశ్‌చంద్ర నాయకత్వం

**కేంద్రప్రభుత్వ పరిశీలక బృందానికి సంజీవరెడ్డి జనార్దనరెడ్డి నివేదిక**

వహించే ఆ బృందంలో కేంద్రప్రభుత్వానికి చెందిన వివిధశాఖల ఉన్నతోద్యోగులు ఐదుగురు వుంటారు. వారితోపాటు మన రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ కె. సుబ్రహ్మణ్యంకూడా వస్తున్నారు. ఈ బృందం 11 తేది ఉదయం సూళ్ళూరుపేటకువచ్చి, మధ్యాహ్నం కాళహస్తివెళ్ళి, తిరిగి సాయంత్రం గూడూరు తాలూకాలో కొన్ని గ్రామాలను చూచి సాయంత్రం నెల్లూరు చేరుతారు. తుఫాను నష్టం అన్నది ఒక్క సూళ్ళూరుపేట, గూడూరు తాలూకాలకే పరిమితంకాదు. నెల్లూరు, కోవూరు, కావలి, వెంకటగిరి తాలూకాలు కూడా చెప్పుకోదగిన నష్టాన్నే అనుభవించాయి. మరి కేంద్రబృందం ఈ హడావుడి పర్యటనలో ఏమి చూడగలదు? ఎన్నని చూడగలదు?

ఐతే ఈ బృందం ఒక్క నెల్లూరుజిల్లా కోసమే రావడంలేదు గనుక, ఇతర కోస్తాంధ్రప్రాంతాలను పర్యటించాల్సి వుంది గనుక, వారు అంతకంటే తీరికగా, విస్తారంగా జిల్లానుచూచే అవకాశంలేదు. కేంద్రంనుంచి మనకేమైనా సహాయం అంటూ వచ్చేటట్లుంటే, అది ఈ కేంద్రబృందం సిఫారసులమీదనే ఆధారపడి వుంటుంది. కాబట్టి వారికి జిల్లా స్థితిగతులను అధికారానధికారులు కూలంకషంగా వివరించగలరనుకొంటాము.

అధికారులమాట అటుంచండి; అనధికారులలో మాకు తెలిసి ఎమ్మెల్సీ శ్రీ ఆనం సంజీవరెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ఒక సుదీర్ఘనివేదిక తయారుచేశారు – కేంద్రబృందానికివ్వడానికి జిల్లాపరిస్థితినంతటినీ సమగ్రంగా, కళ్ళకు కట్టినట్లు అందులో వివరించారు.

సంజీవరెడ్డి, జనార్దనరెడ్డి ఈతుఫాను బీభత్సంలో ఇళ్ళలోతలదాచుకున్న వారుకారు; కాలుకదపకుండా, చల్లకదలకుండా ప్రకటనల వర్షం కురిపించినవారుకారు; ఊహాగానాలతో అంకెలగారడీచేసినవారు కారు. రవాణా సౌకర్యాలు ఏమాత్రం మెరుగైనా వెంటనే వరదప్రాంతాలకు ఉరికినవారు; ఊరూరా తిరిగినవారు; అన్నికష్టనష్టాలూ ఎరిగినవారు. జనార్దనరెడ్డి గూడూరు, సూళ్ళూరుపేట తాలూకాల్లో అవిశ్రాంతంగా తిరిగితే, సంజీవరెడ్డి జిల్లా అంతా అవిరామంగా తిరిగారు. ఆపదలో ఆదుకున్నవాడే ఆప్తుడు; అవసరమైనప్పుడు అనువయించినవాడే ఆత్మీయుడు ఏనాడూ ఎరుగని విపత్తులో జిల్లా కుమిలిపోతున్న దుర్దృష్టకర సమయంలో, దౌర్భాగ్య తరుణంలో నాయకులనుండి ఎంతో ఆశిస్తాం. ఆరచేతిలో వైకుంఠం చూపించగలరని కాదు; ఉత్తుత్తి వాగ్దానాలు చెయ్యగలరని కాదు. నోరులేనివారి కష్టాలు, నోరుతెరిచి చెప్పుకోలేనివారి కడగండ్లు ప్రభుత్వానికి తెలియజేస్తారని; ప్రజాప్రతినిధులుగా తమ ధర్మాన్ని నిర్వహిస్తారని.

ఆ బాధ్యతను పరిపూర్ణంగా నిర్వహించినవారు జిల్లామొత్తంమీద ఈ ఇద్దరే కనిపిస్తున్నారు. మనకేకాదు; తుఫాను బాధితుల్లోనూ ఆ నమ్మకం, ఆ అభిమానం ఏర్పడినట్లుంది. సంజీవరెడ్డి, జనార్దన రెడ్డిగార్లతో కొంతప్రాంతం తిరిగినతర్వాత ఈ అభిప్రాయం ఎవరికైనా కల్గుతుంది.

ఇక – సంజీవరెడ్డి, జనార్దనరెడ్డి కేంద్ర బృందానికి యిచ్చిన నివేదికను పరిశీలిస్తే,






మూడు తుఫానులకు జిల్లా ఎంతగా నష్టపోయిందీ విదితమవుతుంది. జిల్లానష్టాన్ని తెలియజేయడానికే వారి నివేదికలోని ముఖ్యాంశాలనిక్కడ యిస్తున్నాము.

పడమటివైపు కొంతప్రాంతం మినహా, జిల్లాఅంతా తుఫాను తాండవానికి గురి అయింది. జిల్లాజనాభాలో మూడవవంతు-దాదాపు 5 లక్షల మంది– తుఫానువల్ల అష్టకష్టాలకు, తీరనినష్టాలకు లోనయ్యారు.

—తరువాత 7వ పేజీలో



దిగ్గి తరగతులనేకాదు. తుఫానులో తరగతి గదులనుకూడా కోల్పోయిన విడవలూరు గవర్నమెంటు కాలేజిలో ఒకభాగం.

## జనతా ఎంటర్‌ప్రైజెస్

స్వతంత్రపార్కు బిల్డింగ్స్. రూం నెం. 12
ట్రంకురోడ్డు (ఫోన్: 1888) నెల్లూరు.

**1 టెలివిజన్ స్కీము**
(టెలివిజన్, రెఫ్రిజిరేటర్, టైపురైటర్, మోపెడ్ వీటిలో ఏదైనా ఒకటి)
నెలసరి చందా రూ. 50 లు
కాలపరిమితి 50 నెలలు

**2. మోటారుసైకిల్ స్కీము**
(మోటారుసైకిల్, స్కూటర్, టెలివిజన్, రెఫ్రిజిరేటర్ వీటిలో ఏదైనా ఒకటి)
నెలసరి చందా రూ. 100 లు
కాలపరిమితి 50 నెలలు

మా స్కీముల ప్రత్యేకత:

1) ప్రతినెల ప్రతిస్కీములో ఒక లక్కీ డ్రా జరుపబడును. లక్కీ డ్రాలో వచ్చిన సభ్యులకు పైవస్తువులు కొనుటకు నగదు బహుమతులు లేక పై వస్తువులలో ఒకదానిని కొనుటకు చెక్కుగాని యివ్వబడును. లక్కీ డ్రాలో వచ్చిన సభ్యులు మిగత నెలసరి వాయిదాలు చెల్లించనవసరములేదు.

2) లక్కీ డ్రా లో బహుమతులు రానిసభ్యులకు అప్పుగా నూటికి ఒక్కరూపాయ వడ్డీకి ప్రతినెల 10 నుండి 20 మంది సభ్యులకు పై వస్తువులలో ఒకదానిని కొనుటకు రూ. 2500 లు లేక రూ. 5,000 లు యివ్వబడును. అప్పుతీసుకొన్న సభ్యులు కూడా లక్కీ 'డ్రా' లోవుండి బహుమతులు పొందగలరు.

3) 'డ్రా' లు నిర్వహించుటకు ప్రతినెల ఒక డ్రా కమిటీ ఏర్పడును స్కీము సభ్యులే వరుసక్రమముగా 'డ్రా' కమిటీలో వుందురు.

4) సభ్యులు చెల్లించు డబ్బును సభ్యులకుమాత్రమే వినియోగించుట సభ్యులేయమార్చుకొను అవకాశము కల్గించుట, సభ్యులు ఎన్ను కొన్న వస్తువులనుగొనుటకు అవకాశమిచ్చుట మాసంస్థలోని ప్రత్యేక సదుపాయములు.

అనేక సౌకర్యములు కల్గిస్తున్న మా స్కీము వివరాలకు, సభ్యులుగా చేరదలచినవారు ఆఫీసుకు వచ్చిగాని లేదా మా ఏజంటుద్వారాగాని సభ్యులుగాచేరండి!

మాసంస్థలో ఏజంట్లుగా పనిచేయుటకు అనుభవజ్ఞులైన యువతీ యువకులను స్వయంగా ఆఫీసుకువచ్చి సంప్రదించకోరుతున్నాము.

